నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలో బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మహిళలు, యువతులు తీరొక్క పువ్వుతో పేర్చిన బతుకమ్మలను ఒక్క చోట చేర్చి బతుకమ్మ పాటలు పడుతూ ఆనందంగా గడిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు బతుకమ్మ వేడుకలకు హాజరై ఆసక్తిగా తిలకించారు. కేసీఆర్ ప్రతి ఇంటికి పెద్ద అన్నయ్యగా మారి తెలంగాణ ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు సైతం బతుకమ్మ పండుగ సంబరాలలో పాలుపంచుకున్నారు. బతుకమ్మ ఆట పాటలతో మండలంలోని అన్నీ గ్రామాల్లో ఎక్కడ చూసిన బతుకమ్మ పండుగ వేడుకలతో సందడి నెలకొంది.

వెల్లువిరిసిన మతసామరస్యం

నవతెలంగాణ-దండేపల్లి



మండలంలోని తాళ్లపేట గ్రామంలో మతసామరస్యం వెల్లివేరిసింది. ఏ సినిమా దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ కులమత బేధాలు చూపించకుండా అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉన్నప్పుడే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు దావూద్ ఖాన్, సల్లు, హలీం, రహీం, జాఫర్ ఖాన్, షంషీర్ పాల్గొన్నారు.

బీజేపీ టికెట్లు ఖరారు..!


- ఏడు స్థానాల్లో కేటాయింపు..మూడింటిలో పెండింగ్
- అధికారికంగా ప్రకటించడంతో ప్రచారం ప్రారంభం
- టికెట్ దక్కనివారిలో తీవ్ర అసంతృప్తి
- రసవత్తరంగా మారుతున్న ఉమ్మడి జిల్లా రాజకీయం

సార్వత్రిక ఎన్నికల్లో బరిలో నిలిచే భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అభ్యర్థులు ఖరారయ్యారు. ఆ పార్టీ అధిష్టానం శనివారం సాయంత్రమే టికెట్ దక్కిన వారికి ఫోన్లు చేసి ప్రచారం చేసుకోవాలని సూచించగా.. ఆధివారం అధికారికంగా జాబితా విడుదల చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఉండగా.. తొలి జాబితాలో ఏడు నియోజకవర్గాలకు మాత్రమే అభ్యర్థులకు టికెట్లు కేటాయించింది. మిగితా మూడింటిని పెండింగ్‌లో పెట్టడం ఆసక్తి రేపుతోంది. తాజాగా టికెట్లు దక్కించుకున్న వారిలో సంతోషం వ్యక్తంగా.. దక్కనివారిలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. ఇక టికెట్ దక్కించుకున్న అభ్యర్థుల్లో కొందరు టికెట్ వస్తుందనే భరోసాతో ఇది వరకే ప్రచార రథాలను సిద్ధం చేసుకోగా.. మిగిలిన వారు సైతం ప్రచార పర్వంలో దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి ఆదిలాబాద్‌లో సార్వత్రిక ఎన్నికల సమరం రసవత్తరంగా మారుతోంది. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాల్లో అభ్యర్థులకు టికెట్లు కేటాయించింది. తాజాగా బీజేపీ సైతం టికెట్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు ఉండగా ఏడు స్థానాల్లో టికెట్లను ఖరారు చేసింది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల్‌శంకర్‌కు టికెట్ ఖరారు చేసింది. ఇక్కడ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నం చేసినా ఆ పార్టీ అధిష్టానం మాత్రం శంకర్‌వైపే మొగ్గుచూపడంతో సుహాసినిరెడ్డి తీవ్ర అసంతృప్తికి గురవుతున్నట్లు తెలుస్తోంది. ఇక బోథ్ అసెంబ్లీకి ప్రస్తుత పార్లమెంటు సభ్యుడు సోయం బాపురావును బరిలో దింపనుంది. ఇక్కడ తొలి నుంచి బీజేపీ టికెట్ ఆశించిన సాకటి దశరథ్ నిరాశకు గురవుతున్నట్లు తెలిసింది. ఖానాపూర్ టికెట్‌ను మాజీ ఎంపీ రాథోడ్ రమేష్‌కు కేటాయించింది. ఇక్కడ పెంబీ జడ్పీటీసీ జానుబాయి టికెట్ కోసం ప్రయత్నం చేశారు. మహిళా కోటాలో తనకే వస్తుందని భావించినప్పటికీ.. ఆ పార్టీ అధిష్టానం మాత్రం రాథోడ్ రమేష్ వైపే మొగ్గుచూపింది. ఇక నిర్మల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి టికెట్ లభించింది. ఇక్కడ ఇతరుల నుంచి పెద్దగా పోటీ లేకపోవడంతో టికెట్ కేటాయింపులో అధిష్టానానికి ఇబ్బందులు ఎదురుకాలేదని తెలుస్తోంది. ముధోల్ నియోజకవర్గ టికెట్‌ను రామారావు పటేల్‌కు కేటాయించింది. ఇక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పొందిన డా.రమాదేవితో పాటు సీనియర్ నాయకుడు మోహన్‌రావుపటేల్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసినప్పటికీ.. చివరకు ఆ పార్టీ అధిష్టానం మాత్రం రామారావుపటేల్‌కే కేటాయించింది. సిర్పూర్ నియోజకవర్గంలో డా.పాల్వాయి హరీష్‌బాబుకు ఆ పార్టీ టికెట్‌ను ఖరారు చేసింది. ఇక్కడ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.శ్రీనివాస్ సైతం టికెట్ ఆశించినప్పటికీ పార్టీ అధిష్టానం మాత్రం హరీష్‌బాబు వైపే మొగ్గుచూపింది. ఇక బెల్లంపల్లి టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవికి దక్కింది. ఇక్కడ ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొయ్యల ఏమాజీ తొలి నుంచి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ చివరకు నిరాశే ఎదురైంది. ఆ పార్టీ అధిష్టానం మాత్రం శ్రీదేవికే టికెట్ కేటాయిస్తూ నిర్ణయిం తీసుకుంది.





మూడు స్థానాల్లో పెండింగ్..!

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తాజాగా ఉమ్మడి జిల్లాలోని ఏడు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించడంతో ఎన్నికల పోరు రసవత్తరంగా సాగనుంది. ఇప్పటికే బీఆర్ఎస్ పది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. కాంగ్రెస్ మూడు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. మిగితా ఏడింటిలో దసరా తర్వాత టికెట్లను ఖరారు చేయనుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక తాజాగా బీజేపీ ఏడు స్థానాలకు టికెట్లు కేటాయించగా.. మంచిర్యాల, చెన్నూర్, ఆసిఫాబాద్ స్థానాలను మాత్రం పెండింగ్‌లో పెట్టింది. మంచిర్యాల నుంచి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథరావు పోటీ చేస్తారని ప్రచారం జరుగుతున్నా.. టికెట్ మాత్రం ఖరారు చేయలేదు. ఇక చెన్నూర్ నుంచి మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి పేరు దాదాపు ఖరారైందని ప్రచారం జరిగినా..ఆ పార్టీ అధిష్టానం మాత్రం అధికారికంగా ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇక ఆసిఫాబాద్ బరిలో నిలిచేందుకు ఆత్మారాంనాయక్, కోట్నాక్ విజయ్‌లు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఆ పార్టీ అధిష్టానం మాత్రం ఈ ఇద్దరిలో ఎవరికి టికెట్ కేటాయిస్తుందోననే ఉత్కంఠ రేపుతోంది. రెండో జాబితాలో మరికొందరి పేర్లు ఖరారు చేస్తారనే ప్రచారం జరుగుతోంది.


బతుకులు బాగుపడాలంటే బీఎస్పీ అధికారంలో రావాలి



నవతెలంగాణ-జన్నారం

బంజారా బిడ్డల బతుకులు బాగుపడాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బన్సీలాల్ రాథోడ్ అన్నారు. ఆదివారం మండలంలోని తండాలలో జరిగిన మన బిడ్డ-మన భరోసా కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో పర్యటించి బీఎస్పీని గెలిపించాలని కోరారు. గురుకులాలలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన విద్యాభివృద్ధిని గుర్తు చేస్తూ, నియోజకవర్గంలోని ప్రతీ తాండ-గుడాలకు రోడ్డు రవాణా సౌకర్యంతో పాటు అందరికి కార్పొరేట్ ఉచిత విద్యా-వైద్యం అందాలంటే, బీఎస్పీని గెలిపించాలన్నారు. ప్రతీ నిరుద్యోగికి ఉద్యోగాలు రావాలంటే, నిరుపేదలకు ఉపాధి అవకాశాలు రావాలంటే మన బిడ్డా గెలవాలని కాంక్షిస్తూ, బీఎస్పీ ఏనుగు గుర్తు గెలుపే లక్ష్యంగా బీఎస్పీ ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా అభ్యర్థి తనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ మండలం నాయకులు కతేరపాక రవీందర్, రఘువరన్, రేఖ్యానాయక్, వినోద్ కుమార్, దేవిచంద్ నాయక్, దత్తు నాయక్, భీమన్న, సతీష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక



నవతెలంగాణ-భీమారం

ప్రభుత్వ విప్ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ సారథ్యంలో చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధి ఆకర్షితులై పలువురు పార్టీలో చేరారు. ఆదివారం మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి రత్న లక్ష్మి, ఆరెపల్లి బీజేపీ బూత్ కమిటీ సభ్యులు జుమ్మిడి మహేందర్, జుమ్మిడి అర్జున్ కిష్టయ్య, ఆలం రాజు, ఆకుదారి శంకర్ లింగయ్య, జుమ్మిడి శేఖర్, ఆకుదారి దేవేందర్ బీఆర్ఎస్ పార్టీ స్థానిక రాష్ట్ర నాయకులు సర్వోత్తం రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరుతున్న వారిని మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్ కుమార్ నాయక్, నాయకులు భారత్ రెడ్డి, ఆవిడపు సురేష్, కంకణాల సుధాకర్ రెడ్డి, సెగ్యం మల్లేష్ నల్లాల రాజలింగు పాల్గొన్నారు.

టోల్ గేట్ సమీపంలో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమగూడెం శివారులో గల టోల్ గేట్ సమీపంలో నూతన పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సీఐ మహేందర్‌రెడ్డి చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ ఉత్తర్వులతో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య పర్యవేక్షణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నూతన చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా డబ్బు, మద్యం సరఫరాతో పాటు ఓటర్లను ప్రలోభపెట్టే వాటినిపై నిత్యం పటిష్ట నిఘా ఏర్పాటు కోసం సీకంపెనీ 213 మహిళా బెటాలియన్ సిబ్బందితో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ప్రత్యేక బృందాలు సర్కిల్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాయన్నారు. తనిఖీల్లో కాసిపేట ఎస్సై గంగారాం, మహిళా బెటాలియన్ పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-కాసిపేట



మండలంలో ఆయా గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమగూడెం భరత్ కాలనీ, కాసిపేట, దేవాపూర్, కొండాపూర్ యాప, దుబ్బగూడెం, మల్కెపల్లి, ధర్మరావుపేట, ముత్యంపల్లి, సోనాపూర్, కోనూర్, పెద్దనపల్లి, కొమటిచేను, పల్లంగూడ తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు చివరి రోజు ఘనంగా ముగిశాయి. తెల్లవారుజామునే మగవారు పూలు సేకరించి ఇంటికి తీసుకురాగా మహిళలు ప్రత్యేక పూజలు చేసి గుమ్మడి, తంగెడి, గునుగు, బంతితో పాటు పలు రకాల పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చారు. మహిళలంతా కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడి ఉత్సాహంగా చివరి రోజు సద్దుల బతుకమ్మ సంబరాలతో వీడ్కోలు పలికారు. సత్తు పిండి వంటలను ఇచ్చి పుచ్చుకొని ఇచ్చినమ్మ వాయినం, పుచ్చుకుంటిమమ్మా వాయినమంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అర్ధరాత్రి వరకు జరిగిన సంబరాల అనంతరం గ్రామాల శివార్లలోని నీటిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

భీం ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు షేక్ జాఫర్



నవతెలంగాణ-కెరమెరి

భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాఫర్ అన్నాడు. ఆదివారం కుమురంభీం 122 జయంతిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1901 అక్టోబర్ 22న సంకెనపల్లిలో జన్మించిన కుమురంభీం చిన్ననాటి నుండే గిరిజనుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించాడని పేర్కొన్నారు. ఆదివాసుల హక్కుల కోసం జల్, జంగల్, జమీన్, అనే నినాదాలతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడని తెలిపారు. భూస్వాములతో కలిసి ప్రజల దగ్గర నుంచి అధిక పన్ను వసూలు చేయడం ప్రజలను హింసించడం వెట్టి చాకిరి చేయించడాన్ని వ్యతిరేకించాడని తెలిపారు. భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మోహర్ల రాంచందర్, నాయకులు లక్ష్మణ్, శ్రీను, హనుమంతు పాల్గొన్నారు.

కౌటాల : కుమురంభీం జయంతి వేడుకలను మండలకేంద్రంలోని ఆదివాసీ కమ్యూనిటీహాలులో ఆదివారం ఆదివాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీజీ హెచ్ఎం గెడం నానాజీ మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం పోరాడి వీరమరణం పొందిన మహనీయుడని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఆయన ఆదివాసులందరికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం కుమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు అశోక్, తిరుపతి, శివన్న, మధూకర్, వసంత్, దిలీప్ పాల్గొన్నారు.



ప్రజలను మోసం చేసిన కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు



నవతెలంగాణ-నిర్మల్

మాయ మాటలతో ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. ఆదివారం నిర్మల్ రూరల్ మండలంలోని చిట్యాల గ్రామ ఉపసర్పంచ్ బొంపాల చిన్నయ్య, జిల్లా కేంద్రంలోని రాంనగర్‌కి చెందిన నిజాముద్దిన్, గాజులపేట్‌కు చెందిన షెహబాజ్, మొయిన్, ముస్లిం మైనార్టీ యువకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరతామని అన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతీ మహిళకు రూ.2వేల500 అందిస్తామని, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. భూమి లేని రైతు కూలీలకు రూ. 12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు అందిస్తామన్నారు. గృహలక్ష్మీ ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలస్తీన దేశంపై దురాక్రమణ దాడులు దారుణం

నవతెలంగాణ-జన్నారం

బడా ప్రపంచ పెట్టు బడిదారులకు అనుకూలం గానే పాలస్తీనాపై ఇజ్రాయేల్ చేస్తున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాల్సి ఉంటుందని, యుద్ధం అనేది ప్రపంచ మానవాళికి పెను ప్రమాదం అని, వ్యాపార కాంక్షతో ఇజ్రాయేల్ పాలస్తీనాపై దురాక్రమణ దాడులు చేయడం దారుణమని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంత రాష్ట్ర నాయకులు నంది రామయ్య ఆరోపించారు. జన్నారం మండలం చింతగూడలో జరిగిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి నంది రామయ్య మాట్లాడారు. ఇజ్రాయేల్ దేశం ఐక్య రాజ్యసమితి సూచనలను కూడా అతిక్రమిం చిందని, ఆసుపత్రులపై, చిన్నపిల్లలపై మూకుమ్మడి దాడులు చేస్తూ హత్యలకు పూనుకోవడం సమంజసం కాదని, మానవత్వం మరిచి ఇజ్రాయేల్ ఆహారం, వైద్యం పాలస్తీనాకు అందకుండా చేస్తూ రాక్షసతత్వాన్ని చాటుకుంటుందని అన్నారు. అమెరికా లాంటి అగ్ర దేశాలకు కీలు బొమ్మగా మారిన ఇజ్రాయేల్ యుద్ధ కాంక్షతో అనుకూలంగా యుద్ధం చేయడం అనాగరికమన్నారు. ఈ సమావేశంలో ఏఐసీకేఎస్ జిల్లా కన్వీనర్, మాజీ సర్పంచ్ పురంశెట్టి బాపు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రమాదేవి, సీపైఎల్ జిల్లా నాయకులు లక్ష్మణ్, అశోక్, ఏఐసీకేఎస్ మండల అధ్య క్షుడు మల్లేష్ గౌడ్, కార్యదర్శి మున్నయ్య, సీఓడబ్ల్యూ నాయకురాలు స్రవంతి, పావని, సంగీత పాల్గొన్నారు.

ఘనంగా కుమురంభీం జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఖానాపూర్



ఖానాపూర్ పట్టణంలోని కుమురంభీం చౌరస్తాలో ఆదివారం కులసంఘాల ఆధ్వర్యంలో కుమురంభీం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ కుమురంభీం తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవంశానికి నిజాం నవాబుకు, వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడని కొనియాడారు. ఆదిలాబాద్ అడవులలో, గోండు కుటుంబంలో జన్మించారు. తెలంగాణ ప్రజల తరుపున గిరిజన ప్రజల హక్కులు జల్.. జంగల్.. జమీన్.. కొరకు అనేక పోరాటాలు చేసిన గొప్పవ్యక్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాసమళ్ల అశోక్ మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు సిలివెరీ లక్ష్మినర్సయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షులు జంగు రషీద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

దుర్గాదేవికి బోనం ఎత్తిన మహిళలు

నవతెలంగాణ-కడెం



మండలంలోని అంబారిపేట్ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం దుర్గాదేవికి గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు ఎత్తారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గాదేవి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబారిపేట్ గ్రామ సర్పంచ్ కొప్పుల లక్ష్మీ లచ్చన్న, గ్రామ పెద్దలు భక్తులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీహెచ్‌డీ పట్టా సాధించిన అభ్యర్థులకు సన్మానం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలకేంద్రానికి చెందిన చైతన్య కృష్ణ, జంగం రాజేశ్వర్ ఇటీవల పీహెచ్‌డీలో పట్టా పొందారు. ఆదివారం వారిని స్థానిక సర్పంచ్ ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, స్థానికులు, విద్యావంతులు పాల్గొన్నారు.



గంగనీళ్ల జాతరకు తరలివచ్చిన భక్తజనం

- భజనల పాటలకు నృత్యాలు చేస్తూ భక్తులు పాదయాత్ర
- అమ్మవారికి ఘనంగా అభిషేకం



గంగపుత్రులు వలను గొడుగులా పట్టి నగలను తీసుకెళుతున్న దృశ్యం

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్, సారంగాపూర్ మండలాల్లో అడెల్లి పోచమ్మ గంగనీళ్ల జాతర ఉత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. జాతరకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసారు. సాంగ్వి గ్రామంలోని గోదావరి నుంచి అడెల్లి పోచమ్మ ఆలయం వరకు శోభాయాత్ర ఘనంగా జరిగింది. గంగ పుత్రులు చేతపట్టిన వలలో పోచమ్మ తల్లి ఆభరణాలకు భక్తితో మొక్కులు తీర్చుకున్నారు. మేళ తాళాలు, శివసతులు పూనకాలు, భజన గీతాలతో జాతర శోభాయమానంగా సాగింది. భక్త జనుల ఇలవేల్పు అడెల్లి పోచమ్మ గంగనీళ్ల జాతర ప్రతీ ఏటా ఆశ్వయుజ మాసం మొదటి ఆదివారం ఘనంగా నిర్వహించుకుంటారు. శనివారం రోజున అడెల్లి పోచమ్మ దేవస్థానం నుంచి అమ్మవారి ఆభరణాలతో పాదయాత్రగా బయలుదేరి సాయంత్రానికి సాంగ్వి గ్రామానికి చేరుకున్నారు. రాత్రంతా అక్కడే పోచమ్మ ఆలయంలో జాగారం చేశారు. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు మహా పోచమ్మ తల్లి ఆభరణాలను గోదావరి నదిలో శుద్ధి చేశారు. భక్తులు గోదావరి నది జలాలు తీసుకొని మేళ తాళాలతో గంగా నీకు శరణమే ఘనమైన పూజలే అంటూ పాటాలు పాడుతూ, నృత్యాలు చేస్తూ బయలుదేరారు. అడెల్లి దేవస్థానానికి వెళ్లే బాటలో కంజర్, బన్సపల్లి, దిలావర్‌పూర్, మాడేగాం, కదిలి, ప్యారమూర్, వంజర్, యాకర్‌పల్లి, సారంగాపూర్ గ్రామాల్లో అమ్మవారికి వలను గొడుగులా పట్టి శోభాయాత్రతో పెద్ద ఎత్తున జాతరను నిర్వహించారు. సాయంత్రం ఆలయానికి చేరుకున్నాక ఆభరణాలతో పోచమ్మ తల్లిని అలంకరిస్తారు.

మేళ తాళాలు... శివసత్తులు పూనకాలు...

మేళ తాళాలు, ఈరగోలలతో శివసత్తులు పూనకాలు, పోతురాజు విన్యాసాల మధ్య జాతర వైభవంగా జరిగింది. జాతరలో భక్తి పాటల పాడుతూ... డప్పుల దరువులకు యువకులు చేసిన నృత్యాలు అలరించాయి. పోచమ్మ తల్లి దీవించమ్మా అనే నినాదాలతో జాతర దద్దరిల్లింది.

వలనే గొడుగులా పట్టిన గంగ పుత్రులు...

అమ్మవారి ఆభరణాలు సాంగ్వి గ్రామం నుంచి బయలుదేరి దిలావర్‌పూర్ గ్రామ శివారుకు చేరుకోగానే గంగపుత్రులు వలనే గొడుగులా పట్టి ఘనంగా సాగనంపారు. వల కింద ఉన్న అమ్మవారి ఆభరణాలపై ఉండే పసుపు భక్తులు నుదుటిపై పెట్టుకుని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

పోలీసుల పనితీరు భేష్...

ఈ జాతరలో అత్యంత కీలకమైన పాత్ర పోలీసులదే.... అమ్మవారి ఆభరణాలు ఆలయం నుంచి బయలుదేరి గోదావరి నదిలో శుద్ధి చేసి తిరిగి ఆలయానికి చేరేంత వరకు పోలీసులు పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రత అందించారు. నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్, సారంగాపూర్ ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి, దిలావర్‌పూర్ ఎస్సై యాసిత్ అరాఫత్, నిర్మల్ ఎస్సైలు అశోక్, చంద్రమోహన్ పోలీసు బందోబస్తుతో జాతరలో ప్రణాళిక బద్ధంగా భద్రత అందించారు.

యువకుల సామాజిక సేవా...

భక్తుల దాహార్తి తీర్చేందుకు ఓమౌ జయప్ప ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా చేశారు. 2008-09 ఎస్-ఎస్సీ బ్యాచ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఘన స్వాగతం పలికిన గ్రామ పెద్దలు...

దిలావర్‌పూర్ గ్రామానికి అమ్మవారి ఆభరణాలు చేరుకోగానే గ్రామ పెద్దలు బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, సర్పంచ్ విరేష్ కుమార్,

ఎంపీటీసీ గంగవ్వ ముత్యంరెడ్డి, ఉపసర్పంచ్ సామ రాజేశ్వర్‌రెడ్డి, వీడీసీ సభ్యులు పసుల గంగారెడ్డి, దని నర్సయ్య, కోడె శ్రీనివాస్, పీసరి విలాస్, కట్కం రాజరెడ్డి, బూర్ల చిన్న ముత్యం, కదం సాయి పటేల్, రాజు, గంగాధర్ గౌడ్, ఈరప్ప, నర్సయ్య అమ్మవారి ఆభరణాలు దర్శించుకొని, స్థానిక ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో గంగా జలంతో అభిషేకం చేశారు.

తండోపతండాలుగా తరలి వచ్చిన భక్త జనం...

మహా అడెల్లి పోచమ్మ గంగనీళ్ల జాతరకు భక్త జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. కోనేరులో స్నానమాచరించి అడెల్లి పోచమ్మ గుడిలో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. జాతరకు తెలంగాణ నలుమూలల నుండే కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. ఆలయ ఈఓ రంగు రవికిషన్ సకల ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చందు నాయకులు మహిపాల్‌రెడ్డి, పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.



గంగనీళ్ల జాతరలో శివసత్తులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-జైనథ్

మండలంలోని మండగడ గ్రామంలో ఆదివారం ఉదయం బాధిత కుటుంబానికి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల మహేష్ ఆర్థిక సాయం చేశారు. ముక్కెర అశ్విన్ మహారాజ్ గత నెల రోజుల కింద అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అగ్గిమల్ల గణేష్ మహరాజ్ వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కింద రూ.10వేలు ఇచ్చి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, వారి పిల్లల చదువుకు భవిష్యత్తులో ఎలాంటి సహాయానికైనా సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. అనంతరం ముక్కెర అశ్విన్ మహారాజ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జిల్లా నాయకులు కరాడి గంగన్న, బరుకుంటి రాజీవ్, పవన్, సంతోష్, నవీన్, గ్రామస్తులు అశోక్, ప్రభాకర్, స్వామి, రవి, నిఖిల్, రాకేష్, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా కుమురంభీం జయంతి వేడుకలు



నవతెలంగాణ-సారంగాపూర్

మండలకేంద్రంలో ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో కుమురంభీం 122వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతతం ఆదివాసీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కుమురంభీం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి పెత్తందారుల ఆధిపత్యాన్ని అడ్డుకున్న అడవి సింహం అని అన్నారు. జల్ జంగల్ జమీన్ కోసం ఉద్యమ జ్వాల రగిలించిన విప్లవ యోధుడు కుమురంభీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల సాధనకోసం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రచార కార్యదర్శి ముచ్చింఢ్ల భోజన్న, మండల నాయకుడు ఎర్రం గంగన్న, ఉపాధ్యక్షులు తోట మల్లేష్ మండల గౌరవ అధ్యక్షులు భరత్ గంగారాం, గ్రామసర్పంచ్ సుజాత నర్సారెడ్డి, ఉపసర్పంచ్ దేవి ముత్యం, ఏఎంసీ చైర్మెన్ మాజీ రాజ్ మహమ్మద్, గోనేకాపు సంఘం అధ్యక్షులు బొల్లెడ బోజారెడ్డి, మాజీ సర్పంచ్ చంద్ర ప్రకాష్‌గౌడ్, ఎంపీటీసీ పద్మ వీరయ్య, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ పోడ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా మహేశ్వర్‌రెడ్డి ఖరారు

నవతెలంగాణ-నిర్మల్



నిర్మల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. వివిధ సేవ కార్యక్రమాలు చేపడుతూ 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రజారాజ్యం కాంగ్రెస్ పార్టీలో విలీనం తర్వాత 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున వరుసగా పోటీ చేసి ఓటమి చెందారు. కాంగ్రెస్‌లో ఏఐసీసీ అమలు కమిటీ చైర్మెన్‌గా కొనసాగారు. అలాగే అంతకుముందు అదిలాబాద్ ఉమ్మడి జిల్లా జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులుగా సైతం పనిచేశారు. కాగా ఇటీవల కాంగ్రెస్‌లో పలువురు రాష్ట్ర ముఖ్య నాయకులతో అంతర్గత విభేదాలు రావడంతో పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ప్రస్తుతం బీజేపీ ప్రవేశపెట్టిన మొదటి విడుతలో నిర్మల్ నియోజకవర్గం అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్నారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దు

- ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు

నవతెలంగాణ-నార్నూర్

కాంగ్రెస్, బీజేపీ పార్టీని నమ్మొద్దని రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనీ మూడోసారి దీవించాలని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజారిటితో గెలిపించాలని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆదివారం మండలంలోని బోప్పాపూర్ గ్రామంలో ఉమ్మడి మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు పార్టీ కోసం సైనికులుగా పనిచేయాలని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. 70 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు బీఆర్ఎస్ పార్టీ చేసిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి మాట్లాడుతూ భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజక వర్గాని మండలానికి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టో ఈ చిన్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం వివిధ గ్రామాల ఇతర పార్టీకి చెందిన కార్యకర్తలను పార్టీలో కండువా కప్పి ఆహ్వానించారు. ముందుగా గ్రామంలో అంబేద్కర్, గౌతమబుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కనక యాదవ్ రావ్, ఉమ్మడి మండలాల ఎంపీపీలు కనక మోతుబాయి, చంద్రకళ రాజు, బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి అధ్యక్షులు హన్మంత్‌రావ్, పుసం బాదిరావ్, వైస్ ఎంపీపీలు చంద్రశేఖర్, మర్సవానే యోగేశ్వర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు యుర్వేత రూపదేవ్, నార్నూర్ సర్పంచ్, గజానంద్ నాయక్, స్థానిక సర్పంచ్ కనక సెవంత ప్రభాకర్, ఏఎంసీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ అడే, జిల్లా సార్మెడి దుర్గుపటేల్, నార్నూర్ మాజీ జెడ్పీటీసీ రూపవతి న్యానోబా పుష్కర్, ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కనకపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శంకర్, అదే గ్రామానికి చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీలకు చెందిన వారు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో 40 రోజులు కార్యకర్తలు నిర్వీరమంగా కష్టపడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యంరెడ్డి, సరికేల గంగన్న, గాండ్ల చిన్నయ్య లక్ష్మణ్, శ్రీనివాస్, వేణుగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆలయం వరకు పాదయాత్ర

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండలంలోని ముత్నూర్ గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగర వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కేస్లాపూర్ గ్రామ మహిళలు కలశంతో కాలినడకన ముత్నూర్ వరకు బయలు దేరారు. అక్కడ గ్రామ మహిళలు వారికి ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ రేణుక నాగనాథ్ ఆధ్వర్యంలో దుర్గామాత ఆశీస్సులు పొందారు. ఆలయం వద్ద ప్రత్యేకపూజలు వేశారు. గ్రామస్తులు భక్తులకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఐడియా అద్భుతం... కొత్త వారికి భయం..

నవతెలంగాణ-తాంసి



మండలంలోని సవర్గాంలో శునకం గ్రామానికి వచ్చే కొత్తవారిని పరుగులు పెట్టిస్తుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రంగన్న మేకల కాపరి తరుచూ ఈ ప్రాంతంలో పులి సంచారం ఉండటంతో పశువుల కాపరులు, వ్యవసాయదారులు భయాందోళన చెందుతున్నారు. కాగా రంగన్నకు వచ్చిన ఐడియానే గ్రామానికి వచ్చిన కొత్తవారిని పరుగులు పెట్టేలా చేయడానికి కారణమైంది. విషయం ఏంటంటే తన వద్ద ఉన్న కుక్కను అచ్చం పులిలా సారలు పెట్టీ మార్చేశాడు. తన వెంట వస్తున్న కుక్కను చూసి పులేనేమో అని పరుగులు పెడుతున్నారు. దీంతో రంగన్నాను గ్రామస్తులు టైగర్ రంగన్న అని పిలుస్తుండటం విశేషం.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..

నవతెలంగాణ-తాంసి

నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం గొట్కురి, సవర్గాం, పిప్పల్‌ఖోటి, బండల్ నాగపూర్, వడ్డాడి గ్రామాల్లో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డితో పాటు మండల నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మొదటగా జందాపూర్ నుంచి పెద్ద ఎత్తున మోటర్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత శారదా దేవి విగ్రహాలతో పాటు సవారి బంగ్లాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు నూతనంగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. మూడోసారి కూడా కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు సుధాకర్, రాజు, కన్వీనర్ అరుణ్, నాగయ్య, నాయకులు శ్రీధర్‌రెడ్డి, భరత్, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, అశోక్, కృష్ణ, శ్రీనివాస్, మహేందర్, ధనుంజయ్‌రెడ్డి, షరీఫ్, సదానందం, అఫ్రోజ్, రజినీ, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-సిరికొండ

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మంచికంటి యశోద అనే మహిళకు చెందిన ఇల్లు ఆదివారం ఉన్నట్టుండి సాయంత్రం ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో నుంచి మంటలు వ్యాపించాయి. మంటల్లో ఫ్రీజ్, నిత్యావసర సరుకులు, బట్టలు, ఒక తులం బంగారం కాలిపోయాయని తెలిపారు. దాదాపుగా రెండు లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని, బాధితులు తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అన్నదాత్తలకు సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జగదంబాదేవి సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఆదివారం ఎనిమిదో రోజు గ్రామానికి చెందిన పవార్ సక్కుబాయి గణేష్ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. రోజు వారి అన్నదాతలు ముందుకు వచ్చి అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తానాజి, దినేష్, జాదవ్ సూరజ్, జాదవ్ పృథ్విరాజ్, జాదవ్ ఉమాజీ, రాథోడ్ శ్రావణ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటు వేసి పట్టం కట్టండి

నవతెలంగాణ-ముథోల్

బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్ అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపురం, చించాల, గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు లావణ్య రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి కన్వీనర్ రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాలిద్, స్థానిక సర్పంచులు సాయినాథ్, సంగీత మరిబా, ఎంపీటీసీ బండారి గంగాధర్, నాయకులు పెద్ద రాజేశ్వర్, పోతన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రం మురళి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోగొట్టుకున్న ఫోన్ అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సంబంధిత వ్యక్తికి ఆదిలాబాద్ రూరల్ ఎస్సై సయ్యద్ ముజాయిద్ ఆదివారం అందజేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని 4వ వార్డు అనుకుంట గ్రామానికి చెందిన నాగోరావ్ తన సెల్ ఫోను ఇటీవల పోగొట్టుకున్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. కానిస్టేబుల్ శరథ్, శేఖర్ ఉన్నారు.

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

రేపు జిల్లాస్థాయి యోగ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా పాఠశాలల క్రీడ సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 24న మంగళవారం ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్, కాగజ్‌నగర్‌లో యోగ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా పాఠశాలల క్రీడల ప్రధాన కార్యదర్శి సాంబశివరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనేవారు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల, ప్రిన్సిపాల్ నుంచి బోనఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు (జిరాక్స్) వెంట తెచ్చుకోవాలని, ఇతర వివరాలకు జిల్లా పాఠశాల క్రీడల ప్రధాన కార్యదర్శి సాంబశివరావును 9440720514, యోగా అఫిషియల్స్ ఏడుకొండలు 9704010779, అలేఖ్య 8096923672 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

వాంకిడికి చేరిన భారతీయ బౌద్ధమహాసభ యాత్ర

నవతెలంగాణ-వాంకిడి

మంచిర్యాల నుంచి నాగ్‌పూర్ వరకు చేపట్టిన భారతీయ బౌద్ధమహాసభ ద్విచక్ర వాహనాల యాత్ర ఆదివారం మండలంలోని కమాన, వాంకిడికి చేరుకుంది. ఈ సందర్భంగా గురు భూమన్న మహారాజ్, సత్యబ్రహ్మ స్థాపకులు గ్రామాల్లోని బుద్ధవిహార్‌లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు భూమన్న మహారాజ్ మాట్లాడుతూ బౌద్ధతత్వ బాబాసాహెబ్ మార్గంలో ప్రజలు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమాన, వాంకిడి సంఘం నాయకులు యశ్వంత్, కిశన్, మారుతి, శంకర్, వినేష్, హేమాజీ, రోశన్, విఠల్, జయరాం, పాండు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలలో ఆర్‌పీఐ నుంచి పోటీ

- మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి దీపక్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి సిర్పూరు నియోజకవర్గంలో పోటీ చేయనున్నట్లు మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి దీపక్ తెలిపారు. ఆదివారం కరీంనగర్‌లో ఆయన ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ సమక్షంలో ఆర్‌పీఐలో చేరారు. ఈ సందర్భంగా జాడి దీపక్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆర్‌పీఐని స్థాపించారని, ఆ పార్టీ నుండి తాను ఎమ్మెల్యేగా పోటీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం బీఆర్‌ఎస్‌కు చెందిన మౌల్కార్ మిలింద్, సికిందర్‌లు ఆర్‌పీఐలో చేరగా, మిలింద్‌కు ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి పదవి కేటాయించినట్లు జాడి దీపక్ తెలిపారు.

వైన్స్ యజమానికి రూ.10 వేల జరిమానా

నవతెలంగాణ-బెజ్జూర్

మండలకేంద్రంలోని హనుమాన్ వైన్స్ షాపు యజమానికి ఎస్సై అశోక్ రూ.10 వేల జరిమానా విధించారు. ఆదివారం మద్యం షాపును తనిఖీ చేయగా షాపులో రికార్డు సరిగా మెంటెనెన్స్ చేయనందుకు నాన్‌మెంటెనెన్స్ కేసు నమోదుచేసి రూ.10 వేల జరిమానా విధించినట్టు తెలిపారు. రికార్డులు సరిగా నిర్వహించకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మద్యం షాపు నిర్వాహకులను మందలించారు.

మాదిగల యుద్ధభేరి కరపత్రాల విడుదల



నవతెలంగాణ-కాగజ్‌నగర్

వచ్చే నెల ఐదో తేదీన హైద్రాబాద్‌లో నిర్వహించే మాదిగల యుద్ధభేరి కరపత్రాలను ఆదివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు విడుదల చేశారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని, రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీలు మాదిగలకు 23 సీట్లు కేటాయించాలని, కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ఒప్పించాలని, డప్పు-చెప్పు వృత్తిదారులకు రూ.4000ల పెన్షన్ ప్రకటించాలనే తదితర డిమాండ్లతో ఈ యుద్ధభేరి సభ నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మెన ధర్మయ్య, కాగజ్‌నగర్ మండల అధ్యక్షులు ఇగురపు నగేష్, దూడల కుమార్, బొమ్మల నరేష్, కోలేటి స్నేహిత్ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా చెస్ టోర్నమెంట్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 17 నుంచి 22 వరకు కరీంనగర్‌లో జరిగిన ఆలిండియా చెస్ టోర్నమెంట్‌లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లాకు చెందిన అజ్మీర రాజేంద్రప్రసాద్ చెస్ టోర్నమెంట్‌లో ఆల్ ఇండియా రేటింగ్ సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో జిల్లా నుంచి అంతర్జాతీయ రేటింగ్ సాధించిన మొట్టమొదటి ప్లేయర్‌గా రాజేంద్ర ప్రసాద్ నిలువగా పలువురు ఆయనను అభినందించారు. అలాగే అర్జున చెస్ అకాడమీ నుంచి ఆదర్శ పాఠశాలకు చెందిన దుర్గం విద్య అండర్-15 విభాగంలో మొదటి స్థానంలో నిలవగా, దుర్గం ప్రమీల సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా అర్జున చెస్ అకాడమీ చైర్మన్ కోట సుధాకర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.తిరుపతి, అర్జున అకాడమి డైరెక్టర్ పిడుగు స్వరూప, జిల్లా అసోసియేషన్ సభ్యులు బూడిది గోపాలకృష్ణ, కుమ్మరి మల్లేష్, తుపాకుల రవి, గోపిరెడ్డి, గుజ్జె మల్లేష్, నరేష్, రాజేష్‌లు వారిని అభినందించారు. జిల్లా మంచి పేరు తీసుకురావడం చాలా గర్వ కారణం అన్నారు. భవిష్యత్తులో మరింత మంది ప్రతిభ సాధించేలా చూస్తామని తెలిపారు.

నేటి దసరా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రాల్లోని కేస్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో సోమవారం నిర్వహించే విజయదశమి వేడుకలకు అంజనేయస్వామి ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రముఖులు, భక్తులు పాల్గొనగా శమీ వృక్ష పూజను సాంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్లు, అనంతరం భక్తులను అలరించేందుకు భక్తి, సంగీత వినోద కార్యక్రమాలు ఉంటాయని కమిటీ ప్రకటించింది. శ్రీరామచంద్రుని ఎంపిక లక్కీ డ్రా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణం నుంచి పెద్దవాగు వంతెన వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్
- జిల్లా కేంద్రాల్లో పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో నవంబర్ 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. పారా మిలిటరీ దళాలతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ చౌక్, మజీద్ మహల్లా, బ్రాహ్మణవాడ, కసబ్వాడి, సందీప్ నగర్, వీధుల గుండా కవాతులో పాల్గొన్నారు. అనంతరం పారామీటర్ దళాలకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన ప్రకారం విధులు నిర్వహించాలని, రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 597 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో సాధారణ పోలింగ్ కేంద్రాలు 432, సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు 92, ఎల్‌డబ్ల్యూఈ పోలింగ్ కేంద్రాలు 73గా గుర్తించడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామం, జిల్లా అభివృద్ధి చెందుతుందని ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఒకరికి ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ, సీఐలు రాజు, శ్రీనివాస్, నరేందర్, మల్లేష్ పాల్గొన్నారు.

30న జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియాలో పనిచేస్తున్న కోల్ ట్రాన్స్‌ఫోర్టు లారీ డ్రైవర్స్, క్లీనర్స్ హక్కుల సాధన కోసం ఈ నెల 30వ తేదీన చేపట్టే నిరవధిక సమ్మెను కోల్ ట్రాన్స్‌ఫోర్టు కార్మికులు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం సింగరేణి కోల్ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్స్, క్లీనర్ల వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో కోల్ ట్రాన్స్‌ఫోర్టు కార్మికులను కలిసి సమ్మెను జయప్రదం చేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో అనేక సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియా(గోలేటి) అభివృద్ధి చెందడంలోనూ, సంస్థకు రూ.వేల కోట్ల లాభాలు రావడంలోనూ కోల్ ట్రాన్స్‌ఫోర్టు కార్మికులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. వీరికి ఎలాంటి కార్మిక చట్టాలు అమలుచేయడంలేదని, అందరిని శ్రమదోపిడికి గురిచేస్తున్నారన్నారు. డ్రైవర్లకు కనీస వేతనం రూ.32 వేలు, క్లీనర్లకు రూ.18 వేలు ఇవ్వాలని, సీఎంపీఎఫ్, ఆస్పత్రి లేదా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రతినెల 10వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని, లాభాల్లో వచ్చిన వాటాను సింగరేణి డ్రైవర్స్, క్లీనర్స్‌కు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలుచేయాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన డ్రైవర్లకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, దహన సంస్కరణలకు రూ.లక్ష ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదితర హక్కుల సాధన కోసం ఈ నెల 29న చర్చలు ఉన్నాయని, చర్చలు విఫలమైతే ఈ నెల 30వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామన్నారు. కార్యక్రమంలో సింగరేణి కోల్ ట్రాన్స్‌ఫోర్టు లారీ డ్రైవర్లు, క్లీనర్లు యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు అరికిల్ల స్వామి, ప్రధాన కార్యదర్శి ఎక్కే గౌస్, జాయింట్ సెక్రటరీ గోపాల్‌రావు, కోశాధికారి సతీష్, కార్మికులు రహీమ్, చందు, బానయ్య పాల్గొన్నారు.

మాదిగల యుద్ధభేరి విజయవంతం చేయాలి

- టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రవి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మాదిగల ఆత్మగౌరవం కాపాడుకునే దిశగా నవంబర్ 5వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన మాదిగల యుద్ధభేరి విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రవి అన్నారు. జిల్లా కేంద్రంలో యుద్ధభేరి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మాదిగల సముచిత స్థానం కల్పించాలని డిమాండ్‌తో యుద్ధభేరి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో మాదిగల డిక్లరేషన్ ఉండాలన్నారు. ప్రతి రాజకీయ పార్టీ 23 ఎమ్మెల్యే స్థానాలు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలన్నారు. డప్పు, చెప్పు, పెన్షన్ రూ.4000 వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గడచిన పది సంవత్సరాల్లో ప్రభుత్వం ఇచ్చిన ఎస్సీ కార్పొరేషన్ నిధులకు సంబంధించిన శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. వీటితోపాటు మాదిగల ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం యుద్ధభేరి నిర్వహించడం జరుగుతుందని, జిల్లా నుండి పెద్ద ఎత్తున మాదిగలు హాజరు కావాలని కోరారు.

మరోసారి బీఆర్ఎస్‌దే విజయం

- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



నవతెలంగాణ-కౌటాల

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్‌దే విజయమని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దీమా వ్యక్తం చేశారు. మండలంలోని శిర్షా గ్రామంలో ప్రచారానికి వెళ్లగా ఆ గ్రామానికి చెందిన బీజేపీ, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందన్నారు. మాయమాటలు చెప్పే పగటి వేషగాళ్లు వస్తూ పోతుంటారని, వారిని నమ్మవద్దన్నారు. ఎప్పటికీ స్థానికంగా ఉండేది, ప్రజలకు సేవ చేసేది తానేనన్నారు. ప్రజలు సేవా చేసే వారినే కోరుకుంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి తనను ఆదరించాలని వారిని కోరారు.

నామినేషన్ ఖర్చు కోసం విరాళం అందజేస్తా

శిర్షా గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు నామినేషన్ ఖర్చు కోసం వారు పొదుపు చేసిన రూ.5500 నగదును ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ముగిసిన గంగనీళ్ల జాతర

- మంత్రి ఐకేరెడ్డి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సారంగపూర్

మండలంలోని ఆడెల్లి మహా పోచమ్మ జాతర రెండు రోజుల పాటు జరిగిన గంగనీళ్ల పోచమ్మ జాతర ఆదివారం సాయంత్రం ముగిసింది. శనివారం మధ్యాహ్నం పోచమ్మ నగలను అడెల్లి దేవాలయం నుంచి వేలాది మంది భక్తులు కలినడకతో 30కిలో మీటర్ల పాటు సారంగాపూర్ అడెల్లి. యాకర్‌పల్లి, కంజర్, ప్యారమూర్, మాడేగాం, దిలావర్‌పూర్, బండపల్లి, మీదుగా సాంగ్వి గ్రామానికి చెరోకోని శనివారం అక్కడే బస చేసి ఆదివారం ఉదయం గోదావరి నది జలాలతో నగలను శుద్ధి చేసి తిరిగి అదే దారి గుండా భక్తులు నగలను దేవాలయానికి చేరుకొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ భక్తులు తెచ్చిన గంగ జలాలతో దేవిని అభిషేకించి అమ్మవారిని నగలతో అలంకరించి మంగళ హారతులిచ్చారు. వచ్చిన భక్తులకు దేవి దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందిచారు. దీంతో జాతర ముగిసింది. ఆదివారం వేకువ జామున నుంచి ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్, జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్, చంద్రపూర్, నాగపూర్ జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అమ్మవారికి పెరుగన్నం నైవేద్యంగా సమర్పించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు కాలినడకన ప్రయివేట్ వాహనాలలో అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

పోలీసుల భారీ బందోబస్తు...

శనివారం ఉదయం, ఆదివారం సాయంత్రం వరకు జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ రంగు రవికిషన్ గౌడ్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ గంగారెడ్డి అధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

అడెల్లి ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి అల్లోల...

అడెల్లి శ్రీ మహా పోచమ్మను మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి నిచ్చారు. అనంతరం కృష్ణ శిలతో నిర్మిస్తున్న ఆలయ పునర్నిర్మాణం పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రతి యేటా గంగ నీళ్ల జాతర వైభవంగ జరుగుతుంది. వేలసంఖ్యలో అమ్మవారి ఆభరణాలతో సాంగ్వి గ్రామంలోని గోదావరి నదికి కాలినడకన వెళ్లి తిరిగి నగలు శుద్ధి చేసుకోని వస్తారు. మొక్కులు తీర్చుకుంటారు. అలగే ప్రతియేటా మేముకుడా అమ్మవారిని దర్శించుకుంటామని అన్నారు. నూతన ఆలయం త్వరలోనే పూర్తి అవుతుంది వచ్చిన భక్తులకు గంగనీళ్ళ జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అడెల్లి అమ్మవారికి చేనేత పట్టు చీర సమర్పించిన పద్మశాలీలు

మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడెల్లి మహా పోచమ్మ అమ్మవారికి ఆదివారం గంగనీళ్ల జాతర సందర్భంగా ఉదయం ఆరుగంటలకు అమ్మవారికి పుట్టింటి చీరే. సారెగా పద్మ శాలి వంశస్థులు సమర్పించగా ఆలయ పూజరి శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారికి మొక్కుకున్నారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘం సభ్యులు మాట్లాడారు. అడెల్లి శ్రీ మహా పోచమ్మ పద్మశాలిలా ఆడబిడ్డగా ప్రతి యేటా ఆనవాయితీగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ అధికారికంగా జాతర సందర్భంగా మొదటగా అమ్మవారికి పద్మశాలి వంశస్థులు చేనేత వస్త్రాలు సమర్పించేలా జీఓను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

హరీష్‌బాబుకే బీజేపీ టిక్కెట్

- సంబరాలు జరుపుకున్న బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



సిర్పూరు(టి) నియోజకవర్గ టిక్కెట్ ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబుకే అధిష్టానం కేటాయించింది. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన తొలి జాబితాలో హరీష్‌బాబు పేరును ప్రకటించారు. మొదటి నుండి ఈ టిక్కెట్ కోసం బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పోటీ పడ్డారు. హరీష్‌బాబుది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబ కావడం, ఆయనకు వ్యక్తిగత ఓటు బ్యాంక్ ఉండడం, గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి అధికార బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్పకు గట్టి పోటీ ఇవ్వడాన్ని పరిగణలోనికి తీసుకున్న అధిష్టానం హరీష్‌బాబుకే టిక్కెట్ కేటాయించింది. మాజీ ఎమ్మెల్యేలు పాల్వాయి పురుషోత్తంరావు-రాజ్యలక్ష్మి దంపతుల ఏకైక కుమారుడైన హరీష్‌బాబు అమెరికాలో వైద్య విద్యను పూర్తి చేసి కొన్నాళ్లు హైద్రాబాద్‌లో వైద్యునిగా కొనసాగారు. 2017లో ఏ పార్టీతో సంబంధం లేకుండా రాజకీయరంగ ప్రవేశం చేసి కాగజ్‌నగర్‌లో స్థిరపడ్డారు. 2018 అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందు కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి సుమారు 59,000ల ఓట్లు రాబట్టుకున్నారు. తర్వాత 2021, ఫిబ్రవరిలో బీజేపీలో చేరారు. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా కొనసాగుతున్నారు. కాగా బీజేపీ టిక్కెట్ హరీష్‌బాబుకు కేటాయించడంతో ఆ పార్టీ శ్రేణులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక రాజీవ్‌చౌక్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ

నవతెలంగాణ-దహెగాం

మండలకేంద్రంతో పాటు బీబ్రా, ఐనం, కొత్మీర్ తదితర గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే రకరకాల పూలను తీసుకొచ్చి ఇంటి వద్ద అందమైన బతుకమ్మను పేర్చి, సమీపంలోని వాగుల్లో ఇసుకను తీసుకొచ్చి గౌరమ్మను ప్రతిష్టించారు. అనంతరం ఇండ్లలో తయారుచేసిన బతుకమ్మను ఆయా చౌరస్తాల వద్ద పెట్టి సద్దుల బతుకమ్మ సంబరాలను మహిళలు జరుపుకున్నారు. ఆడిపాడిన అనంతరం రాత్రి వేళల్లో డీజే చప్పుళ్ల మధ్య సమీప పెద్దవాగులో నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మూరో తీన్‌మార్



ఒకే ఒక్కడు..షమి

ధర్మశాల : ఐసీసీ 2023 ప్రపంచకప్‌లో తొలి నాలుగు మ్యాచులకు బెంచ్‌కు పరిమితమైన మహ్మద్ షమి.. అవకాశం దక్కిన ధర్మశాలలో దుమ్మురేపాడు. న్యూజిలాండ్‌పై ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన షమి (5/54) ప్రపంచకప్‌లో ఈ ఘనత సాధించిన రెండో భారత బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా భారత బౌలర్లకు ఇది తొమ్మిదో ఐదు వికెట్ల ప్రదర్శన కాగా.. మహ్మద్ షమి 2019 ప్రపంచకప్‌లోనూ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. షమి సహా ఆశీష్ నెహ్రా (2003), వెంకటేశ్ ప్రసాద్ (1999), రాబిన్ సింగ్ (1999), యువరాజ్ సింగ్ (2011), కపిల్ దేవ్ (1983) ప్రపంచకప్ మ్యాచ్‌లో ఐదు వికెట్ల తీసిన భారత బౌలర్లు.

కివీస్‌ను కొట్టేశారు

- ఛేదనలో విరాట్ కోహ్లి దూకుడు
- షమి ఐదు వికెట్ల ప్రదర్శన
- కివీస్‌పై భారత్ ఘన విజయం

ఛేదనలో మొనగాడు మళ్లీ చెలరేగాడు. అగ్రజట్టు న్యూజిలాండ్ పేసర్లపై దండెత్తాడు. విరాట్ కోహ్లి (95), రోహిత్ శర్మ (46) మెరవటంతో న్యూజిలాండ్‌పై భారత్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రపంచకప్ గ్రూప్ దశలో వరుసగా ఐదో విజయం నమోదు చేసిన టీమ్ ఇండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. డార్లీ మిచెల్ (130) సెంచరీతో తొలుత న్యూజిలాండ్ 273 పరుగులు చేయగా.. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' మహ్మద్ షమి (5/54) ఐదు వికెట్ల ప్రదర్శనతో విజృంభించాడు.

నవతెలంగాణ-ధర్మశాల

ఐదుకు ఐదు. ప్రపంచకప్ గ్రూప్ దశలో ఆతిథ్య భారత్ ఐదేసింది. ఆసీస్, అఫ్గాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్.. ఇప్పుడు న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. గ్రూప్ దశలో ఐదు విజయాలతో సెమీఫైనల్స్ స్థానం దాదాపు కైవసం చేసుకుంది. ధర్మశాలలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. 274 పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లి (95, 104 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), రోహిత్ శర్మ (46, 40 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (39 నాటౌట్, 44 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) కదం తొక్కారు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 273 పరుగులు చేసింది. డార్లీ మిచెల్ (130, 127 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లు), రచిన్ రవీంద్ర (75, 87 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. భారత పేసర్ మహ్మద్ షమి (5/54) ఐదు వికెట్లు తీసుకున్నాడు.

విరాట్ దూకుడు

ఛేదనలో ఓపెనర్లు అదరగొట్టారు. రోహిత్ (46), గిల్ (26) అదిరే ఆరంభం అందించారు. నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లు కొట్టిన రోహిత్ అర్ధ సెంచరీ ముంగిట వికెట్ కోల్పోగా.. కాసేపటికే గిల్ సైతం పెవిలియన్ దారి పట్టాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లి (95) సమయోచిత ఇన్నింగ్స్‌తో మెప్పించాడు. శ్రేయస్ అయ్యర్ (33), కెఎల్ రాహుల్ (27), రవీంద్ర జడేజా (39 నాటౌట్)లు కోహ్లికి చక్కటి సహకారం అందించారు. ఐదు ఫోర్లు, ఓ సిక్సర్లత 60 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన విరాట్ కోహ్లి.. వన్డేల్లో శతకం నం.49కు ఐదు పరుగుల దూరంలో వికెట్ కోల్పోయాడు. భారత్ విజయానికి, కోహ్లి శతకానికి ఐదు పరుగులు అవసరమైన దశలో సిక్సర్ కోసం ప్రయత్నించిన కోహ్లి క్యాచౌట్‌గా నిష్క్రమించాడు. మహ్మద్ షమి (1 నాటౌట్) తోడుగా జడేజా లాంఛనం ముగించాడు.

డార్లీ మిచెల్ శతకం

టాస్ నెగ్గిన టీమ్ ఇండియా తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. ధర్మశాల పిచ్‌పై పవర్‌ప్లేలో భారత పేసర్లు చెలరేగారు. డెవాన్ కాన్వే (0)ను సిరాజ్ డకౌట్ చేయగా.. విల్ యంగ్ (17)ను షమి సాగనంపాడు. దీంతో 19 పరుగులకే కివీస్ ఓపెనర్లను కోల్పోయింది. ఈ దశలో రచిన్ రవీంద్ర (75), డార్లీ మిచెల్ (130) కివీస్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. మూడో వికెట్‌కు 159 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. ఆరంభంలోనే ఓపెనర్లను అవుట్ చేసిన భారత్.. రవీంద్ర, మిచెల్‌కు జీవనదానాలు అందించింది. డీఆర్ఎస్ సైతం కివీస్‌కు కలిసొచ్చింది. ఐదు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 56 బంతుల్లో రవీంద్ర అర్ధ సెంచరీ నమోదు చేయగా.. మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో డార్లీ మిచెల్ 60 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. రచిన్, డార్లీ క్రీజులో పాతుకుపోయినా.. రన్‌రేట్ మాత్రం సాధారణంగా సాగింది. ఇది భారత్‌కు కలిసొచ్చింది. రచిన్ నిష్క్రమించినా.. రవీంద్ర శతక విన్యాసం చేశాడు. ఏడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 100 బంతుల్లో వంద పూర్తి చేశాడు. గ్లెన్ ఫిలిప్స్ (23) ఒక్కడే లోయర్ ఆర్డర్‌లో మెప్పించాడు. టామ్ లేథమ్ (5), మార్క్‌చాప్‌మాన్ (6), మిచెల్ శాంట్నర్ (1), మాట్ హెన్రీ (0), లాకీ ఫెర్గుసన్ (1) తేలిపోయారు. ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్ ఆడిన మహ్మద్ షమి ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు. కుల్దీప్ యాదవ్ (2/73), బుమ్రా (1/45), సిరాజ్ (1/45) రాణించారు.

స్కోరు వివరాలు

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : డెవాన్ కాన్వే (సి) అయ్యర్ (బి) సిరాజ్ 0, విల్ యంగ్ (బి) షమి 17, రచిన్ రవీంద్ర (సి) గిల్ (బి) షమి 75, డార్లీ మిచెల్ (సి) కోహ్లి (బి) షమి 130, టామ్ లేథమ్ (ఎల్బీ) కుల్దీప్ 5, గ్లెన్ ఫిలిప్స్ (సి) రోహిత్ (బి) కుల్దీప్ 23, మార్క్ చాప్‌మాన్ (సి) కోహ్లి (బి) బుమ్రా 6, మిచెల్ శాంట్నర్ (బి) షమి 1, మాట్ హెన్రీ (బి) షమి 0, లాకీ ఫెర్గుసన్ రనౌట్ 1, ట్రెంట్ బౌల్ట్ నాటౌట్ 15, ఎక్స్‌ట్రాలు : 15, **మొత్తం : (50 ఓవర్లలో ఆలౌట్) 273.**

వికెట్ల పతనం : 1-9, 2-19, 3-178, 4-205, 5-243, 6-257, 7-260, 8-260, 9-273, 10-273.

బౌలింగ్ : జస్‌ప్రీత్ బుమ్రా 10-1-45-1, మహ్మద్ సిరాజ్ 10-1-45-1, మహ్మద్ షమి 10-0-54-5, రచిన్ రవీంద్ర 10-0-48-0, కుల్దీప్ యాదవ్ 10-0-73-2.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (బి) ఫెర్గుసన్ 46, శుభ్‌మన్ గిల్ (సి) మిచెల్ (బి) ఫెర్గుసన్ 26, విరాట్ కోహ్లి (సి) ఫిలిప్స్ (బి) హెన్రీ 95, శ్రేయస్ అయ్యర్ (సి) కాన్వే (బి) బౌల్ట్ 33, కెఎల్ రాహుల్ (ఎల్బీ) శాంట్నర్ 27, సూర్యకుమార్ యాదవ్ రనౌట్ 2, రవీంద్ర జడేజా నాటౌట్ 39, షమి నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 5, **మొత్తం : (48 ఓవర్లలో 6 వికెట్లకు) 274.**

వికెట్ల పతనం : 1-71, 2-76, 3-128, 4-182, 5-191, 6-269.

బౌలింగ్ : ట్రెంట్ బౌల్ట్ 10-0-60-1, మాట్ హెన్రీ 9-0-55-1, మిచెల్ శాంట్నర్ 10-0-37-1, లాకీ ఫెర్గుసన్ 8-0-63-2, రచిన్ రవీంద్ర 9-0-46-0, గ్లెన్ ఫిలిప్స్ 2-0-12-0.

కమ్మేసిన మంచు

భారత్, కివీస్ మ్యాచ్‌కు మంచుతో కూడిన మేఘాలు అంతరాయం కలిగించాయి. భారత ఇన్నింగ్స్ 15వ ఓవర్లో మంచు మేఘాలు మైదానంలోకి ప్రవేశించాయి. ఫీల్డ్ అంపైర్లు సహా కివీస్ కెప్టెన్‌తో విరాట్ ఈ విషయంపై మాట్లాడటం కనిపించింది. ఆ తర్వాతి ఓవర్లో పరిస్థితి మరింత దిగజారింది. గ్రౌండ్‌ను పూర్తిగా మంచు కమ్మేయగా..ఒకరికొకరు కనిపించని పరిస్థితి ఏర్పడింది. అంపైర్లు మ్యాచ్‌ను పది నిమిషాలు పాటు నిలిపివేశారు. గ్రౌండ్‌ను వీడిన ఆటగాళ్లు.. పరిస్థితి చక్కబడిన తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగు పెట్టారు. అనూహ్య అంతరాయంతో ఇన్నింగ్స్‌లో డ్రింక్స్ విరామానికి ఒకసారికే పరిమితం చేశారు.



కొనసాగిన అవుట్‌ఫీల్డ్ కష్టాలు

భారత్‌లో అత్యంత సుందర మైదానం ధర్మశాల. మంచు కొండల అంచున క్రికెట్ మ్యాచ్ చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపిస్తారు. చూసేందుకు అభిమానులకు అద్భుతంగా ఉన్నప్పటికీ.. ఆడేందుకు ఆటగాళ్లకు అనువైన పరిస్థితులు లేవు!. ఇక్కడ తడితో కూడిన అవుట్ ఫీల్డ్‌తో క్రికెటర్లు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. బౌండరీ లైన్ వద్ద బంతిని ఆపేందుకు ప్రయత్నిస్తూ గాయాల బారిన పడుతున్నారు. క్రికెటర్లు అవుట్‌ఫీల్డ్‌పై ఫిర్యాదు చేసినా.. నిర్వాహకులు పెద్దగా మార్పులు చేయలేదు. కివీస్‌తో మ్యాచ్‌లో మిడ్ ఆఫ్‌లో ఫీల్డింగ్ చేస్తూ రోహిత్ శర్మ సైతం గాయం ప్రమాదం అంచున నిలిచాడు. వెంటనే మైదానాన్ని వీడిన రోహిత్.. మళ్లీ గ్రౌండ్‌లోకి అడుగు పెట్టాడు. అవుట్‌ఫీల్డ్ బాగాలేకపోవటంతో ఫీల్డింగ్ ఇరు జట్లకు ఇబ్బందికరంగా మారింది.

పాక్‌కు స్పిన్ సవాల్

- నేడు అఫ్గాన్‌తో బాబర్ సేన ఢీ



చెన్నై : 2023 ఐసీసీ ప్రపంచకప్ రసవత్తరంగా మారుతోంది. డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌ను అఫ్గనిస్థాన్ ఓడించగా, ధనాధన్ దంచికొడుతున్న దక్షిణాఫ్రికాను నెదర్లాండ్స్ మట్టికరిపించింది. చిన్న జట్లు అద్భుత ప్రదర్శనతో అభిమానుల దృష్టిని తమవైపునకు తిప్పుకుంటున్నాయి. ఇంగ్లాండ్‌ను ఓడించిన అఫ్గనిస్థాన్ నేడు చెపాక్‌లో పాకిస్థాన్‌పై సైతం విజయం సాధించాలనే సంకల్పంతో కనిపిస్తోంది. స్పిన్ స్వర్గధామం చెపాక్‌లో అఫ్గనిస్థాన్ స్పిన్ త్రయం రషీద్ ఖాన్, ముజీబ్ రెహమాన్, మహ్మద్ నబిలు అత్యంత ప్రమాదకరం కానున్నారు. గత మ్యాచ్‌లో ఇక్కడే ఆస్ట్రేలియా చేతిలో ఓడిన పాకిస్థాన్‌కు నేడు తప్పక నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగు మ్యాచుల్లో రెండే విజయాలు సాధించిన పాకిస్థాన్.. మరో మ్యాచ్‌లో ఓడితే సెమీఫైనల్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకోగలదు. ఇదే సమయంలో అఫ్గనిస్థాన్‌కు ఓ ఓటమి ఆ జట్టును టాప్-4 రేసు నుంచి నిష్క్రమించేలా చేస్తుంది. దీంతో నేడు అఫ్గనిస్థాన్, పాకిస్థాన్ మ్యాచ్‌పై ఆసక్తి మరింత పెరిగింది.

స్పిన్ పిచ్‌పై పాక్ పేసర్ షహీన్ అఫ్రిది అదరగొట్టాడు. పరుగుల వరద పారిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శనకు తోడు ఆకట్టుకునే ఎకానమీ సాధించాడు. ఆసీస్‌తో మ్యాచ్‌కు వాడిన పిచ్‌నే నేటి మ్యాచ్‌కు సైతం వాడుతున్నారు. దీంతో అఫ్రిది మరోసారి పాకిస్థాన్‌కు కీలకం కానున్నాడు. షాదాబ్ ఖాన్, మహ్మద్ నవాజ్‌లు పాక్‌కు ఆశించిన మాయజాలం చేయటం లేదు. కెప్టెన్ బాబర్ ఆజమ్ బ్యాట్‌తో నిరాశపరుస్తున్నాడు. మహ్మద్ రిజ్వాన్ నిలకడగా మెప్పిస్తున్నా.. సహచర బ్యాటర్ల నుంచి మద్దతు లభించటం లేదు. షకీల్, షఫీక్‌లు ఆరంభంలో ఆరంభంలో చూపిన తెగువ ఇప్పుడు చూపించటం లేదు. ఇటీవల అఫ్గనిస్థాన్‌తో మ్యాచ్ సైతం పాకిస్థాన్‌కు భావోద్వేగ సమరంగా మారింది. దీంతో ఇటు అఫ్గనిస్థాన్‌కు, అటు పాకిస్థాన్‌కు నేడు చెపాక్‌లో విజయమే లక్ష్యం. అఫ్గనిస్థాన్, పాకిస్థాన్ ప్రపంచకప్ గ్రూప్ దశ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ఆరంభం కానుంది.

టాప్లేకు గాయం

ప్రపంచకప్‌కు దూరమైన ఇంగ్లాండ్ పేసర్



ముంబయి : ఐసీసీ ప్రపంచకప్ డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌కు టైటిల్ నిలుపుకునే క్రమంలో ఇక్కట్లు తప్పటం లేదు. ఆరంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన ఇంగ్లాండ్.. అఫ్గనిస్థాన్ చేతిలో చారిత్రక పరాజయంతో సరిపెట్టుకోలేదు. ముంబయి వాంఖడెలో దక్షిణాఫ్రికా చేతిలో 229 పరుగుల తేడాతో వన్డే చరిత్రలోనే దారుణ పరాజయం ఇంగ్లాండ్ మూటగట్టుకుంది. ఇప్పుడు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా.. ఇంగ్లాండ్ తరఫున ప్రపంచకప్‌లో ఉత్తమ ప్రదర్శన చేసిన పేసర్ రీసీ టాప్లే గాయానికి గురయ్యాడు. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో రీసీ టాప్లే ఎడమ చేతి బొటనవేలికి గాయమైంది. వైద్య పరీక్షల్లో టాప్లే బొటన వేలి ఎముక విరిగిందని తేలింది. టాప్లే స్థానంలో మరో పేసర్‌ను ఇంగ్లాండ్ త్వరలోనే ప్రకటిస్తుందని ఆ జట్టు బౌలింగ్ కోచ్ వెల్లడించాడు. మోచేతి గాయం నుంచి కోలుకున్న జోఫ్రా ఆర్చర్ అందుబాటులో ఉన్నప్పటికీ.. అతడిని ఎంపిక చేసే అవకాశాలు లేవని తెలుస్తోంది.

నవచిత్రం

ఈ సక్సెస్.. ఆరంభం మాత్రమే

రవితేజ, దర్శకుడు వంశీ కృష్ణ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ కాంబినేషన్‌లో ప్రేక్షకులు ముందుకు వచ్చిన పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'టైగర్ నాగేశ్వరరావు'. అన్ని వర్గాల ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకుల నుంచి అద్భుతమైన ప్రసంశలు అందుకుంటూ దసరా విన్నర్‌గా అలరిస్తోంది. రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో వరల్డ్ వైడ్‌గా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ సక్సెస్ మీట్ నిర్వహించింది. రవితేజ మాట్లాడుతూ, 'టైగర్ నాగేశ్వరరావు'ను అద్భుతంగా రిసీవ్ చేసుకుంటున్నారు. ప్రేక్షకులు, శ్రేయోభి లాషులు, నా తమ్ముళ్ళయిన అభిమానులు అందరూ గొప్పగా ప్రశం సిస్తున్నారు. వాళ్ళే సినిమాని బ్రహ్మండంగా ప్రమోట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో మరో హైలెట్ యాక్షన్. పీటర్ హెయిన్ ట్రైన్ ఎపిసోడ్, మిగతా యాక్షన్ సీక్వెన్స్‌ని రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ చాలా చక్కగా చేశారు. ఈ సినిమా సక్సెస్ క్రెడిట్ వారికి కూడా దక్కుతుంది. దర్శకుడు వంశీ కొత్తవాళ్ళతో కూడా అద్భుతంగా చేయించారు. 'విక్రమార్కుడు'లోని విక్రమ్ రాథోడ్ తర్వాత నాకు మళ్ళీ అంతటి సంతృప్తిని ఇచ్చిన పాత్ర 'టైగర్ నాగేశ్వరరావు. దర్శకుడు వంశీకృష్ణకి మంచి సామర్థ్యం ఉంది. తను నెక్ట్స్ లెవెల్‌కి వెళ్తాడు. అతనితో మరో సినిమా చేస్తా. అలాగే రైటర్ శ్రీకాంత్ విస్సా చాలా ప్రతిభావంతుడు. తనలోనూ అపారమైన ప్రతిభ ఉంది. తనతోనూ ఇకపై ట్రావెల్ చేస్తా' అని తెలిపారు. 'ఇందులోని ప్రతి సన్నివేశాన్ని, డైలాగ్‌ని ప్రేక్షకులు గొప్పగా ఎంజాయ్ చేస్తున్నారు. గూస్ బంప్స్ వస్తున్నాయని చెబుతున్నారు. రవితేజ నటన, ఎమోషన్స్, యాక్షన్ ఇలా ప్రతీదీ ప్రేక్షకులని అలరిస్తోంది. నాకు ఇది పెద్ద సినిమా. సినిమాకి మేము ఊహించని స్పందన రావడం దర్శకుడిగా ఆనందాన్ని ఇచ్చింది' అని దర్శకుడు వంశీ కృష్ణ చెప్పారు.



నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ,'ప్రేక్షకుల నుంచి స్పందన, కలెక్షన్స్, షోస్, రోజురోజుకి పెరుగుతున్నాయి. ఇది ఆరంభం మాత్రమే. ఇప్పుడే సెలబ్రేషన్స్ మొదలయ్యాయి. మరిన్ని వేడుకలు ఉంటాయి' అని తెలిపారు.

అదే.. నా లక్ష్యం

సెవెన్ హిల్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై బిగ్‌బాస్ సీజన్ 7 తెలుగు ఫేమ్ గౌతమ్ కృష్ణ హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది. శ్వేతా అవాస్తి, రమ్య పసుపులేటి నాయికలు. పి.నవీన్ కుమార్ దర్శకుడు. సతీష్‌కుమార్ నిర్మిస్తు న్నారు. ఈయన గతంలో 'బట్టల రామస్వామి బయో పిక్కు' చిత్రాన్ని నిర్మించి, విమర్శకుల ప్రశంసలతో పాటు చక్కని గుర్తింపు తెచ్చుకున్నారు. తదుపరి ఆర్.పి. పట్నాయక్‌తో 'కాఫీ విత్ ఏ కిల్లర్' చిత్రాన్ని తెరకెక్కించారు. తాజాగా ఆయన నిర్మిస్తున్న మూడో చిత్రమిది. చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే మూడు షెడ్యూళ్ళు పూర్తయ్యాయి. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ, 'గతంలో నేను నిర్మించిన రెండు చిత్రాలు ప్రేక్షకాదరణ పొందాయి. 'ఆకాశ వీధుల్లో' చిత్రంతో గుర్తింపు తెచ్చుకుని ఇప్పుడు బిగ్‌బాస్ సీజన్ 7 షోతో మరింత పాపులర్ అయిన గౌతమ్ కృష్ణతో ఈ సినిమా చేయడం ఆనందంగా ఉంది. అతనికి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోనూ మంచి క్రేజ్ ఉంది. ఈ కథకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యాడు. ఒక సాధారణ మధ్యతరగతి వ్యక్తి స్టూడెంట్ నుంచి కార్పోరేట్ స్థాయికి ఎలా ఎదిగాడు అనే ఇతివృత్తంతో రూపొందుతున్న చిత్రమిది. ఫ్యామిలీ, యూత్‌కి బాగా కనెక్ట్ అవుతుంది. త్వరలో ఫస్ట్‌లుక్, టీజర్‌ను విడుదల చేస్తాం. నిర్మాణా నంతర కార్యక్రమాలు పూర్తి చేసి విడుదల తేదీని ప్రకటిస్తాం. యువత, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అన్ని అంశాలతో చిత్రాలు తీయాలన్నదే నా లక్ష్యం' అని చెప్పారు.



సెవెల్ హిల్స్ సతీష్‌కుమార్

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.